## ద్రాక్షారామంలో భీమేశ్వరలయం దేవాలయంలో పూజలు

**● చేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్**



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి ఆంధ్రప్రదేశ్ ద్రాక్ష రామం లో ని భీమేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు చేసిన నర్సంపేట నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,కోశాధికారి కేవీ సుబ్బరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండకీ మంజూరైన సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి



**తోలి అక్షరం :వలిగొండ, ఫిబ్రవరి, 19:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణమునకు వలిగొండ పట్టణంలో శంకుస్థాపన.. వలిగొండ పట్టణంలో రోడ్డు పనుల విస్తరణ పనులను పరిశీలించి రోడ్డు పనులను త్వరితగతున పూర్తి చేయాలని అధికారులకు సూచించి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి రోడ్డు ఇరువైపుల ఉన్న డబ్బలను తొలిగించి వారికి శాశ్వత మడిగలు కట్టించి వారికి అందుబాటులోకి తెస్తామని చెప్పడం జరిగింది.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 19:** కొమ్మాయిగూడెం గ్రామంలో శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆరే కులస్తుల సంఘం అధ్యక్షుడు చీమలపాటి జగదీష్ మాట్లాడుతూ శివాజీ యొక్క గొప్పతనాన్ని కొనియాడినాడు. శివాజీ 375 యుద్ధాలు చేసి విజయ్ దంక మోగించిన చరిత్ర చత్రపతి శివాజీ ఓటమి ఎరగని వీరుడు, మహా యోధుడు. తన జీవితాంతం ప్రజా శ్రేయస్సుకు ఎన్నో గొప్ప నిర్ణయాలు తీసుకున్నాడు. మరాఠీ స్థాపకుల్లో చత్రపతి శివాజీ అగ్ర గన్యుడు. శత్రువుల భార్య కూడా కన్న తల్లి లా చత్రపతి శివాజీ చూసుకునేవాడు. శివాజీని కీర్తించినాడు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చీమలపాటి జగదీష్ ఉపాధ్యక్షుడు కోణాల మధు కార్యదర్శి మోటే నరేష్ సహాయ కార్యదర్శి సాపిడి రామకృష్ణ గద్దే రమేష్, కోశాధికారి మోటే నవీన్, గౌరవ అధ్యక్షులు మోటే మారయ్య, మోటి రాజు యూత్ సభ్యులు శివ, సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు



## విసిన్ ప్లే పాఠశాలలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ కూమార్ పల్లి రోడ్డు లో ఉన్న విసిన్ ప్లే పాఠశాలలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకశీల వృద్ధ ఆశ్రమం కు పాఠశాల తరుపున 50 కేజీల బియ్యం అందజేశారు. అనంతరం శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దీప్తి మాట్లాడుతూ.. హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని, తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఫాతిమా, టీచర్లు వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో మన ఊరు, మన వార్డు కార్యక్రమం

**● బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్**





**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లి గ్రామమన వార్డు -మన బంజరు పల్లి గ్రామంలో సర్పంచ్ రమేష్ రాథోడ్ వారి ఆధ్వర్యంలో మన వార్డు -మన ఊరు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భాగంగా1వార్డ్ మరియు 2 వార్డ్ గడపగడపకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా వార్డు సభ్యులతో వార్డు సమస్యల గురించి చర్చించడం జరిగింది. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ గురించి మరియు విద్యుత్ లైన్ ల గురించి మరియు పాత ఇందిరమ్మ ఫ్లాట్ ల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ రాథోడ్ మరియు ఉప సర్పంచ్ ఎర్ర సుజాత- రాజు,:వార్డు మెంబర్లు కొంగ శ్రీనివాస్,ఓర్రె మహేశ్వరి మౌనిక -రాజు, స్వాతి అనిల్, ఉప స్వామి మరియు గజ్జల సంపత్ మరియు పొన్నాల స్వామి మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## శివాజీ స్ఫూర్తితో దేశ సేవకు కృషి చేయాలి

**● మోత్కూల గూడలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి**

**● విగ్రహ ఆవిష్కరణకు భూమి పూజ**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 19:** నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో శివాజీ విగ్రహ ఆవిష్కరణకు భూమి పూజ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ మాట్లాడుతూ... శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి, పరిపాలనా నైపుణ్యం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో అన్యాయం, అక్రమాలను ఎదుర్కొనే ధైర్యం ప్రతి ఒక్కరిలో ఉండాలని,యువత శివాజీ అడుగుజాడల్లో నడిచి దేశసేవకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, సామాజిక ఐక్యతకు శివాజీ సిద్ధాంతాలు మార్గదర్శకమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారా గ్రామం మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. త్వరలోనే శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, గ్రామ ప్రజలకు స్ఫూర్తి కేంద్రంగా నిలపాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మోత్కూల గూడ శివాజీ యూత్ సభ్యులు,గ్రామ పాలకవర్గం సభ్యులు, వార్డు సభ్యులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్‌కు సత్కారం





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 19:** నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ అగ్గునూరి బస్వం మరియు కౌన్సిలర్ విశాల విశ్వం గార్లను బీసీ జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప దంపతులు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని వారు కోరారు.

## వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 19:** చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ ఆరెగూడెం గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగంపల్లి కిషోర్ తండ్రి మాజీ ఉపసర్పంచ్ నాగంపల్లి మోతయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి ఆరెగూడెం గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి పెద్దకాపర్తి గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు లింగస్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగంపల్లి కిషోర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నూతి తిరుమలేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్యాల మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రేమిడాల లింగస్వామి యాదవ్ శ్రీనివాస్ ఆరూరి రాములు వల్లందాస్ దశరథ లింగస్వామి మధు సాపిడి నరసింహ పాల్గొన్నారు

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి





**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మొగలు సామ్రాజని అతిపిన వయసులో గడగడలాడించి 390 పైన సామ్రాజ్యాలను జయించిన భారతదేశం ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో ర్యాలీ ప్రారంభానికి ముందు ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పిఎసిఎస్ మాజీ చైర్మన్ మారం ఎమ్మార్పీఎస్టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు ఈ కార్యక్రమం నిర్వాహకులు శ్రీరంగం సంపత్ బిజెపి మండల అధ్యక్షులు నాయిని అశోక్, రావుల భాస్కర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్ కనుకుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన రవి


**● తన వంతుగా సహాయం అందిస్తున్న గ్రామ వార్డ్ సభ్యులు బొమ్మెర బోయిన రవళి**



**తొలి అక్షరం/పెద్దవంగర ఫిబ్రవరి 19:** మండలంలోని అవుతాపురం గ్రామం లో ఇటీవల అనారోగ్యం తో మృతిచెందిన ఎండీ నాసర్ కుటుంబానికి నేడు గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెరబోయిన రవి మరియు గ్రామ వార్డు సభ్యులు బొమ్మరబోయిన రవళి 25 నెస్త్ర ల బియ్యం,5 నెస్త్ర ల వంట నూనే అందచేశారు అనంతరం వారికి మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు రవి మాట్లాడుతూ మీకు కాంగ్రెస్ పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉంటుంది అని భరోసా ఇవ్వడం జరిగింది అలాగే కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయిన మీరు దిగులు చెందకూడదు అని ధైర్యం గా ఉండాలి అని కోరారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వాజ సెల్ అధ్యక్షులు గద్దల స్వామి, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు కొండా అనిల్, కార్యదర్శి చాట్ల లచ్చినారీ,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఒలిమియా, గ్రామ ఎస్ఏ సెల్ అధ్యక్షులు గద్దల సుధాకర్, యూత్ అధ్యక్షులు గాదేరాజు వెంకటేష్,బోధేపల్లి సందీప్, బొమ్మెరబోయిన మహేందర్, గద్దల అశోక్, గాదేరాజు రోహిత్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కంఠమహేశ్వర స్వామి బోనాల పండుగ

**● జంగిలిగొండ గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యల జగన్నాథం**





**తొలి అక్షరం/మహబూబాబాద్ ఫిబ్రవరి 19:** జిల్లా మహబూబాబాద్ మండల కేంద్రంలో జంగిలిగొండ గ్రామంలో కంఠమహేశ్వర స్వామి బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొయ్యల జగన్నాథం పెద్ద గౌడ్, పంజాల నారాయణ, సారు కొల్ల గౌడ్ గోల్కొండ వెంకన్న, మధ్యల . మాజీ సర్పంచ్ గోల్కొండ రామచంద్రయ్య, ఆధ్వర్యంలో జంగిలిగుండ గ్రామంలో కంఠమహేశ్వర స్వామి బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది . అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌడ సంఘ సభ్యులు ఉన్నారు, ప్రజాస్వామ్య నాయకుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.. గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు జగన్నాథం మరియు గోల్కొండ రామచంద్రయ్య మాజీ సర్పంచ్, గౌడ సంఘం కార్యదర్శి జలగం యాక సాయిలు సంఘం కార్యదర్శి, జలగం యాక సాయిలు గౌడ్ సంఘం, ఈ బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న గౌడ సంఘం ఉపాధ్యక్షులు పెరుమాండ్ల మల్లేష్, సభ్యులు నల మాస ప్రభాకర్, గోల్కొండ శ్రీనివాస్, పంజాల రామ్మూర్తి, పెరుమాండ్ల మల్లేష్ , వేముల సుధాకర్, గోల్కొండ రమేష్, గోల్కొండ నరేష్, గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కీర్తిశేషులు పాపకంటి శేఖర్ 11వ వర్ధంతి

**● ప్రజా కళాకారుడు, తెలంగాణ కళామతల్లి ముద్దుబిడ్డ పాప కంటి శేఖర్ ● షాద్ నగర్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 19:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలోని అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రజా కళాకారుడు తెలంగాణ కళామతల్లి ముద్దుబిడ్డ పాప కంటి శేఖర్ 11వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా షాద్ నగర్ తాలూకా జేఏసీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం,ఆయన ఉద్యమ సేవలను స్మరించుకోవడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం అహర్నిశలు శ్రమించిన పాపకంటి శేఖర్ త్యాగస్ఫూర్తి, ఉద్యమ



నిబద్ధత యువతకు మార్గదర్శకమని ఉద్యమ నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి తెలంగాణవాసి బాధ్యత అని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసి పాప కంటి శేఖర్ కు జోహార్లు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో తాలూకా చైర్మన్ ఏం జనార్ధన్,వైస్ చైర్మన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ కరుణాకర్, తాలూకా కన్వీనర్ గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్, హెల్త్ సూపర్వైజర్ జక్కుల శ్రీనివాస్, కొందుర్గు మండల మాజీ వైస్ ఎంపీపీ మంగులాల్ నాయక్, సిఐటియు రాజు నాయక్, పాప కంటి శేఖర్ తమ్ముడు. పాపగంటి కృష్ణ, మాణిక్యం సీతారాం, భీష్వ కృష్ణయ్య, మందారం నర్సింలు, ఏఐఎస్ఎఫ్ పవన్, రవీంద్రనాథ్, ఆర్టీసీ అర్జున్ కుమార్, కేశంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం, గాయకుడు శివ,చౌదరి గూడెం మండలం ఎలుకగూడెం సర్పంచ్ చాకలి బందయ్య,పద్మారం మాజీ సర్పంచ్ చెన్ని గారి నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నవరం వెంకట్ నర్సింహారెడ్డి, పద్మారం వెంకటేష్ యాదవ్,ఎస్సీ సెల్ కన్వీనర్ అశోక్, భీమయ్య, వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నవీన్, కృష్ణకుమార్ లు ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

# అవుతపురంలో నేడు ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**తొలి అక్షరం/పెద్ద వంగర ఫిబ్రవరి 19:** భరత జాతి ముద్దుబిడ్డ .వీరత్వం, పరాక్రమానికి ప్రతీకగా భావించే ఛత్రపతి శివాజీ మహారాజా జయంతి వేడుకలను నేడు మండలంలోని ఆవుతపురం గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటి సారి జయంతి వేడుకల్లో భాగంగా గ్రామంలో యువకులు అంత భారీ సంఖ్యలో ర్యాలీ లో పాల్గొని చత్రపతి శివాజీ మహారాజ్ నినాదాలు చేశారు. తదుపరి చత్రపతి శివాజీ మహారాజ్ ఫోటో ను ఆవిష్కరణ చేసి పూలమాల వేయటం జరిగింది.గ్రామంలోనీ చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ సభ్యులు ఈ జయంతి వేడుకలను నిర్వహించారు. వచ్చే సంవత్సరం వరకు గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు కి అన్ని విధాలుగా ప్రయత్నం చేసి విగ్రహ ఆవిష్కరణ చేస్తామని అధ్యక్షుడు పగిడిపాల మధుగోపాల్ అన్నారు.అలాగే చత్రపతి శివాజీ మహారాజ్ అనేవాడు 17వ శతాబ్దంలో మహారాష్ట్ర ప్రాంతంలో స్థాపించిన మాళవీ సామ్రాజ్యానికి ఆధ్యాత్మిక నాయకుడు మరియు సైనిక దళనాయకుడు. ఆయన జననం 1630లో శ్రీరాజ్ గడ్డ (రాజ్ గడ్డ) లో జయభేరి కుటుంబంలో జరిగింది. చిన్న వయసులోనే ధైర్యం, విజ్ఞానం మరియు తార్కిక ప్రతిభతో ఆయన పట్ల ప్రతి ఒక్కరి గౌరవం ఏర్పడింది. శివాజీ మహారాజ్ స్వయంగా



సైనిక వ్యూహాలను రూపకల్పన చేసి, మఠాలు, కోటలు నిర్మించి, స్థానిక ప్రజల సౌభాగ్యం మరియు భద్రత కోసం కృషి చేశారు. ముస్లిం మరియు దక్షిణ భారతంలోని పరాక్రమశీల సామ్రాజ్యాల నుండి తన సామ్రాజ్యాన్ని రక్షించడంలో ఆయన గొప్ప విజయం సాధించారు. శివాజీ మహారాజ్ అత్యుత్తమ సైనిక వ్యూహశాస్త్రజ్ఞుడు మాత్రమే కాక, ప్రజల సంక్షేమానికి అంకితమైన పాలకుడు కూడా. ఆయన ఏర్పాటు చేసిన స్వాతంత్ర్యప్రియ, ధార్మిక, మరియు సామాజిక విధానాలు తరువాతి శతాబ్దాల



మహారాష్ట్ర రాజకీయ, సాంస్కృతిక మరియు సామాజిక రంగాలకు దారితీసాయి. ఆయన జీవితం, విజయాలు మరియు ధైర్యం ప్రతి భారతీయుడికి గర్వకారణం.చత్రపతి శివాజీ గురించి ప్రతి ఒక్కరు కూడా విద్యార్థి దశలోనే ఆయన చేసిన పోరాటాల గురించి ఆయన వ్యక్తిత్వం గురించి నేర్చుకోవాలని నేటి యువత శివాజీ మహారాజున ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని తెలియజేశారు. చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ సభ్యులు , గ్రామ యువకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేయటం జరిగింది.

## పెద్ద ముప్పారంలో ఘనంగా శివాజీ విగ్రహావిష్కరణ



**తొలి అక్షరం/దంతాలపల్లి ఫిబ్రవరి 19:** దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం లో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని గురువారం ఘనంగా ఆవిష్కరించారు అన్నదాత యూత్ అద్వారంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని సర్పంచ్ భరత్ బాబు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం న్యాయం నీటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దంతాలపల్లి ఎస్సై గ్రామ పెద్దలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వెటర్నరీ వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**- రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని కోరిన ఎమ్మెల్యే**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 19:** నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో షాద్ నగర్ నియోజక వర్గంలో పని చేస్తున్న వెటర్నరీ వైద్యులతో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...షాద్ నగర్ లో పోస్టింగ్ తీసుకొని డిప్యుటేషన్ పై ఇతర ప్రాంతాల్లో పని చేస్తున్న ఉద్యోగుల డిప్యుటేషన్ లను వెంటనే రద్దు చేయాల ని జిల్లా వెటర్నరీ అధికారి శ్రీనివాస్ రావు ను ఆదేశించారు. నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న 22 వెటర్నరీ అసిస్టెంట్ ఖాళీలను వెంటను భర్తీ చేయుటకు రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్తాను అని అన్నారు. అదేవిధంగా దశల వారీగా వెటర్నరీ బిల్డింగ్ ల మరమ్మత్తు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఉపాధి హామీ పనుల ప్రారంభం



**తొలి అక్షరం/దంతాలపల్లి ఫిబ్రవరి 19:**

దంతాలపల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు గురువారం గ్రామ సర్పంచ్ బాలాజీ.పంచాయతీ కార్యదర్శి వెంకన్న కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు నిరంతరం పని కల్పించడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు అర్హులైన కూలీలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు పనుల. వద్దా ఎండ తీవ్రత దృశ్యాన్ని తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

## ధైర్యం, న్యాయం, ధర్మం, ఆత్మగౌరవానికి స్ఫూర్తి ప్రదాత ఛత్రపతి శివాజీ మహారాజ్

**● తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కేశంపేట్**





**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 19:** పాపిరెడ్డిగూడ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమం శివాజీ యూత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేశంపేట్ మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మాట్లాడుతూ దార్శనిక నాయకుడు, అసాధారణ నిర్వాహకుడు, వ్యూహాత్మక ఆలోచనాపరుడు మరియు స్వరాజ్య విజేతకు మనం గౌరవంగా నమస్కరిస్తాము. ఆయన ధైర్యం మనకు స్ఫూర్తినిస్తుంది, ఆయన పాలన మనల్ని నడిపిస్తుంది మరియు ఆయన న్యాయం మరియు ఆత్మగౌరవ స్ఫూర్తి మన సమాజాన్ని బలోపేతం చేస్తుంది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, ఉపసర్పంచ్ తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, తాండ్ర రమేష్ రెడ్డి, పర్వతాలు, నర్సింలు, యాదయ్య, కే నర్సింలు, వార్డ్ మెంబర్స్, సురేష్, నందు, రవి, శ్రీను, నరేందర్, ప్రవీణ్, చిన్న, ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ మెంబర్స్, గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ చైర్మన్‌కు సత్కారం

**● సత్కరించిన సీనియర్ జర్నలిస్టు ఆమనగంటి శివకుమార్**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 19:** నూతనంగా ఎన్నికైన షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ను సీనియర్ జర్నలిస్ట్ ఆమనగంటి శివకుమార్ మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలకు సేవ చేయాలని, మున్సిపాలిటీని దిగ్విజయంగా అభివృద్ధి పథంలో నడపాలని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, పార్టీలకతీతంగా సహృదయమైన నిర్ణయాలతో ఉత్తమమైన పాలన చేయాలని ఆకాంక్షించారు.


## ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాల ఏర్పాటుకు కృషి చేస్తా...

**● త్వరలో అధికారికంగా నెంబర్ ప్రకటిస్తా... ● శివాజీ ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు పాటుపడతా ● బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శీను ప్రకటన**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 19:** షాద్‌నగర్ నియోజకవర్గంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సాహం మరింత విస్తరించేలా గ్రామగ్రామాన శివాజీ విగ్రహాల ఏర్పాటు కోసం కృషి చేస్తానని రంగారెడ్డి జిల్లా బీసీ సేన జిల్లా అధ్యక్షుడు స్పష్టం చేశారు.శివాజీ మహారాజ్ వీరత్వం, ధైర్యసాహసం, స్వాభిమాన పోరాటం నేటితరం యువతకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... యువతలో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు శివాజీ ఆశయాలు మార్గదర్శకమని చెప్పారు. ప్రతి గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేసి, ఆయన త్యాగాలను, పోరాట పటిమను గుర్తు చేసేలా చైతన్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.శివాజీ మహారాజ్ స్ఫూర్తితో సమాజంలో ఐక్యత, స్వాభిమానం, ధర్మరక్షణ వంటి విలువలు బలపడతాయని, నవ సమాజ నిర్మాణంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు.విగ్రహాల ఏర్పాటుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.యువత, సామాజిక సంఘాల ప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్నయం చేసుకొని,శివాజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తామూ భాగస్వామ్యం అవుతామని తెలిపారు. అతి త్వరలో అధికారికంగా నెంబర్ ని ప్రకటిస్తామని స్పష్టం చేశారు.

## మాడుగులపల్లిలో ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం: ఎంవీఎన్ ట్రస్ట్ అండతో మహిళలకు స్వయం ఉపాధి



**తొలి అక్షరం/మాడుగులపల్లి/ఫిబ్రవరి 19:** మహిళలు ఆర్థికంగా ఎదిగి, తమ సొంత కాళ్లపై తాము నిలబడాలనే లక్ష్యంతో మాడుగులపల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ నాయకులు ఎం.వి.ఎన్ మల్లు వెంకట నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, ఎం.వి.ఎన్ ట్రస్ట్ ఇంచార్జ్ నర్సిరెడ్డి ఈ శిక్షణా కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు బయట వ్యక్తులపై ఆధారపడకుండా, కుట్టు పని నేర్చుకుని స్వయం కృషితో జీవనోపాధి పొందాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. మండల పరిధి గ్రామాలలో ఆసక్తి గల మహిళలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని నైపుణ్యం పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్, దేవి రెడ్డి మల్లారెడ్డి, రవి,సీతారాం రెడ్డి, కాకులవరం నాని, నాగయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

